
ప్రజాశక్తి
శుక్రవారం 19 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





నాణ్యమైన పొగాకు పండించండి..

ప్రజాశక్తి-కందుకూరు :'దక్షిణ ప్రాంత తేలిక నేలల్లో సుస్థిరమైన,నాణ్యమైన పొగాకు ఉత్పత్తి కోసం ఉత్తమ వ్యవసాయ పద్ధతులను సమగ్రపరచడం" అనే అంశంపై రైతులకు,క్షేత్ర సిబ్బందికి కందుకూరు 26, పొగాకు బోర్డు ఆవరణలో సమావేశం జరిగింది. ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్.రామారావు హాజరై మాట్లాడారు. రైతులు పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన పొగాకును పండించాలని కోరారు. ముఖ్య అథులుగా గుంటూరు పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయం నుంచి మేనేజర్ ఎక్స్‌టెన్షన్ జె సురేఖ, ఎన్ఐఆర్‌సిఎ పరిశోధన కేంద్రం కందుకూరు హెడ్ ,శాస్త్ర వేత్త డాక్టర్ ఎం.అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.గంగాధర, కందుకూరు కషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్ బాబు, ఐటిసి,జిపిఐ కంపెనీల ప్రతినిధులు, పొగాకు బోర్డు వివిధ వేలం కేంద్రాల నుండి వేలం నిర్వాహణాధికారులు, క్షేత్రసిబ్బంది, రైతులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులు పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు చేపట్టి నాణ్యమైన పొగాకు పండిం చాలని తెలిపారు. దక్షిణ ప్రాంత తేలిక నేలల పొగాకు రైతులు, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామారావు

మున్సిపల్ కార్మికులపై పోలీసుల జులుం

పిడిగుద్దులు..మహిళలపై దురుసు ప్రవర్తన -63 మంది అరెస్టు, విడుదల



సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, కార్మికులను పోలీస్ వ్యానులో స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికులపై పోలీసులు జులుం ప్రదర్శించారు..తమ న్యాయమైన కార్మికులు సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని ఆందోళనకు దిగిన కార్మికులపై అకారణంగా పోలీసులు దౌర్జన్యం చేశారు.. 45 రోజులుగా శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్మికులు గురువారం ఉదయం ఎపి మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం సందర్భంగా అధికారులను నేరుగా కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా బారాషాహిద్ దర్గా ప్రాంతం నుంచి మున్సిపల్ కార్మికులు భారీ స్థాయిలో ప్రదర్శనగా కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకునేందుకు బయల్దేరారు. 14 రోజుల సమ్మె కాలానికి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర ఇన్‌ఛార్జి డిఎస్‌పి, రూరల్ డిఎస్‌పి, స్పెషల్ పోలీసు బలగాలు, రోప్ పార్టీ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని ఆ ప్రదర్శనను అడ్డుకునేందుకు గట్టి ప్రయత్నం చేశారు. పోలీసు చర్యలకు గట్టిగా ఎదుర్కొంటూ కార్పొరేషన్ కార్యాలయం దగ్గరకు చేరుకున్నారు. మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరిస్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చారు.. ఆ హామీలు అమలు చేయాలని కోరుతూ కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేయాలని పట్టుబట్టారు. కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లేందుకు మమ్మల్ని అను మతిం చాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.కార్పొరేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున కార్మికులు లోపలికి వెళ్లేందుకు వీల్లేదంటూ పెద్ద ఎత్తున పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మగ పోలీసులు మహిళలని కూడా చూడకుండా తాకరాని చోట తాకుతూ గందరగోళం సృష్టించారు. అడ్డుకున్న కార్మికులను ఇష్టా నుసారంగా పోలీసులు తమ లాఠీలకు పనిచెప్పారు. ఈ సందర్భంగా అనేక మంది మహిళా కార్మికులకు రక్తపు గాయాలయ్యాయి. ఇంతలో పోలీసులు దాదాపుగా 63 మంది నాయకులను, కార్మికులను అరెస్టు చేసి రెండు వాహనాల్లో ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఒక మినీ బస్సులో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, పి.సూర్యనారాయణ, దేశ మూర్తి, భాగ్యమ్మ, పలువురు మున్సిపల్ కార్మికులు రెండవ వాహనంలో సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచలనర్సయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కామాక్షమ్మ, మనోజ్, సూజాతమ్మ, వజ్రమ్మ, ఎం.శ్రీనివాసులు తదితరులను పోలీసులు అరెస్టు చేసి వెంకటాచలం వైపు ఒక వాహనాన్ని, కొత్తూరు వైపు మరో వాహనాన్ని తీసుకెళ్లారు. చివరకు ఈ రెండు వాహనాలను ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. తమ నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో మిగిలిన కార్మికులు కార్పొరేషన్ కార్యాలయ సమీపంలో రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సొంత పూచీ కత్తుపై విడుదల చేశారు.

మున్సిపల్ కార్మికులు ఆందోళన గురించి తెలుసుకున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ నందన్ పలువురు కార్పోరేటర్లు ఆందోళన చేస్తున్న కార్మికులు వద్దకు వచ్చి మీ నాయకులను పోలీసులు విడిచిపెడతారని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరింస్తామని చెప్పడంతో కార్మికులు అందుకు అంగీకరించలేదు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మా సమస్యలు పరిష్కరించాల్సిందే అని తెగేసి చెప్పారు.



ముున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులును పోలీసులు లాక్కెళ్తున్న దృశ్యం



సిఐటియు రూరల్ కార్యదర్శి పెంచలయ్యను లాక్కెళ్తున్న పోలీసులు

అరెస్టులు అమానుషం : సిపిఎం

ముున్పిపల్ కార్మికుల అరెస్ట్ అమానుషమని, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు.గతంలో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గతంలో 14 రోజులు సమ్మె చేశారని, అధికారులు చర్చలు నిర్వహించిన సమయంలో సమ్మెకాలానికి వేతనాలు చెల్లిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. నిరసన ప్రదర్శన చేస్తున్న కార్మికులను రెండు దపాలుగా పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా వాహనాల్లో ఎక్కించి నగరం అంతా తిప్పి ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా నాయకులను, కార్మికులను పోలీసులు అరెస్టు చేయడంతో పరిష్కారం లభించదన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు నిరంతరం కొనసాగిస్తుండటం వల్లనే కార్పొరేషన్ పరిశుభ్రంగా ఉందని, అటువంటి పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినదని, వారికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల చాలా శోచనీయమన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే

కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

- ○నేడు నల్లజెండాలతో నిరసన ప్రదర్శన
- ○20న మండల కేంద్రాల్లో ధర్నా
- ○సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



విలేకర్ల సమావేశంలోమాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం ఓ పథకం ప్రకారం మహాత్మగాంధీ గ్రామీణ ఉపాది హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే దానికి చట్ట సవరణ చేస్తున్నట్లు ప్రకటించి ఏకంగా పథకం పేరునే మార్పు చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు.గురువారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసు కోవాలన్నారు. ఆ పథకాన్ని యథాథంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు గాంధీ బొమ్మ సెంటర్‌లో నల్ల జెండాలతో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. 20న సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన మండల కేంద్రాలల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యుపిఎ ప్రభుత్వ పాలనలో వామపక్షాల సిఫారస్సు మేరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మగాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలుల్లోకి తీసుకొచ్చిం దన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి మహాత్మగాంధీ పేరును మాయం చేయాలన్న దురాలోచనతో ఈ నిర్ణయం తీసుకుందదని, గాంధీజీని చంపిన గాడ్సే పేరును బిజెపి ముందుకు తీసుకొచ్చే విధంగా పాలన సాగిస్తుందని దుయ్య బట్టారు. ఈ నేపథ్యంలో ఆ పథకానికి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ 'అన్న పేరుతో అమలు చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కూటమి ప్రభుత్వంలోని టిడిపి, జనసేన నాయకులు బిజెపికి సూచనలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఎంతో మేలు చేసే 'ఉపాధి' చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభు త్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని, వీటిని ప్రజలు తిప్పికొట్టాలన్నారు. అందులో భాగంగానే ఆ బిల్లును వామపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు.

ఇఎస్ఐ హాస్పిటల్‌ను ప్రారంభించండి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి జిల్లా కేంద్రంలో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు దఫాలు మంత్రిని కలిసి ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై చర్చలు జరిపిన ఎంపి.. మరోసారి గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో మన్సుఖ్ మాండవీయను కలిసి చర్చించారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.



కేంద్ర మంరతికి విజ్ఞప్తి చేస్తున్న ఎంపి వేమిరెడ్డి

క్రీడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయండి

ఎంతోమంది యువత విశేషంగా రాణిస్తున్న బాడ్మింటన్ ఆటకు సంబంధించి తగిన శిక్షణ అందించేందుకు నెల్లూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. గురువారం కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను ఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 41వ వార్షికోత్సవం సందర్భంగా 75 ఏళ్ల దాటిన సభ్యులకు గురువారం సన్మానం జరిగింది. పట్టణంలోని జనార్ధనస్వామి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులను సన్మానించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. సంఘం భవనానికి మరమ్మత్తులు, ఇతర సౌకర్యాలను కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చిమ్మిరి నరసింహం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంటూరి మాల్యాద్రి ట్రెజరర్ పి.శ్రీనివాసరావు, అసోసియేటివ్ సహఅధ్యక్షులు కే చిన్నయ్య, మరియు విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఫోన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు ప్రభుత్వం అందిస్తున్న అధునాతన 5జీ ఫోన్లను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పంపిణీ చేశారు. కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలో 154 మంది, ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో 184 మందికి ఫోన్లు స్వయంగా అందించారు.ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందేలా అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. కందుకూరు సిడిపిఓ ఉషారాణి, ఉలవపాడు మండల సిడిపిఓ మాధవి లత, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలో హౌస్ మెరిట్ అవార్డ్ ప్రోగ్రామ్ గురువారం నిర్వహించారు. విద్యార్థులను నాలుగు హౌస్‌లుగా విభజించి పోటీలను నిర్వహించారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యాన్ని పెంపొందించడానికి 'కరిక్యులం సిస్టమ్' అమలులో భాగంగా ప్రతి నెల ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు మాట్లాడారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగడం వల్ల ఇంగ్లీష్ భాషపై పట్టు వస్తుందని,తద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.డైరెక్టర్ జి.బాలభాస్కర రావు మాట్లాడుతూ గ్లోబలైజేషన్ యుగంలో ఇంగ్లీష్ కేవలం ఒక సబ్జెక్టు మాత్రమే కాదని,అది ప్రపంచాన్ని కలిపే ఒక శక్తివంతమైన వారధి అని అభివర్ణించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వంట సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు :పట్టణంలో కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల పాఠశాలకు కందుకూరు మానవత ఆధ్వర్యంలో గురువారం వంట సామాగ్రి పంపిణీ చేశారు. స్టీల్ బకెట్లు, గిన్నెలు, హస్తాలు, సాంబార్ గిరి లాంటి 19 వస్తువులను పట్టణ టిడిపి అధ్యక్షులు దామల్లేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. మల్లేశ్వరరావు మాట్లాడారు. మానవతా చైర్మన్ శశిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ కోవూరు మాలకొండయ్య, ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, వైస్ ప్రెసిడెంట్ మంచిరాజు మురళీమోహన్, సెక్రెటరీ గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు.



గ్రంథాలయంలో తనిఖీ



ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు శాఖ గ్రంథాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి జి.వి.శివారెడ్డి గురువారం వార్షిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. పాఠకులను సభ్యత్వాలను పెంచేందుకు గ్రంథాలయ సెస్ బకాయిలను వసూలు చేయుటకు కషి చేయవలసినదిగా సూచించినారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలందిచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం సూచించారు. గురువారం విద్యుత్తు భవన్‌లోని స్కాడా కార్యాల యంలో టౌన్ డివిజన్‌కు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు

ఇన్‌ఛార్జి మేయర్ అధ్యక్షతన

కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో గురువారం కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులు, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ గా ఉన్న పొట్లూరు స్రవంతి ఈనెల 14వ తేదీన వ్యక్తిగత కారణాలవల్ల పదవికి రాజీనామా చేసి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి తన ప్రతినిధుల ద్వారా అందజే శారని తెలిపారు. తదుపరి చేపట్టవలసిన చర్యలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం జరుపుకునేందుకు ఏర్పాటు చేయాలని సూచిస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ కమి షనర్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అత్యవసర సర్వసభ్య సమావేశంలో పొట్లూరు స్రవంతి రాజీనామాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని రూప్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్ ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూప్‌కుమార్ యాదవ్

కేసులను పరిష్కరించండి : డిఎస్‌పి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు సబ్ డివిజన్ పోలీసు ఆఫీసులో డిఎస్‌పి బాలసుబ్రమణ్యం సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్స్,ఎస్ఐలతో నెల వారి నేర సమీక్ష నిర్వహించారు..ఇందులో వివిద కేసులను పరిశీలించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను త్వరితగతిన పరిష్కరించమని ఆదేశించారు. ఈనెల 13వ తేదీ జరిగిన నేషనల్ లోక్ అదాలత్‌లో మంచి ప్రతిభ కనబరచిన లింగసముద్రం, కందుకూరు టౌన్ ,గుడ్లూరు కోర్టు కానిస్టేబుల్స్‌కి రివార్డులు డీఎస్పీ బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా అందజేశారు.



సమీక్షిస్తున్న డిఎస్‌పి

పెంచలయ్య మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 15వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ ప్రాంత నివాసి, రజక సంఘం సీనియర్ నాయకులు తిరుపతి పెంలచయ్య (87) ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం మధ్యాహ్నం ఆయన స్వగృహంలోనే మృతిచెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సమాచారం తెలిసిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి పెంచలయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రజక సంఘంలో పనిచేస్తూ రజకుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. పెంచలయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, టి.దయాకర్ అజయ్‌కుమార్, సూర్య నారాయణ, ఎ.శ్రీనివాసులు, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలియ జేశారు.మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



పెంచలయ్య భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు




పెంచలయ్య (ఫైల్)

'వెర్టిగో' సమస్యలపై అప్రమత్తం

'మెడికవర్' వైద్యులు నాగేంద్ర

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో వెర్టిగో కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయని, యువతలోనూ తల తిరుగుడు సమస్యలు ఆందోళనకర స్థితిలో ఉన్నాయని మెడికవర్ ఈఎన్‌టి విభాగం వైద్యులు నాగేంద్ర కడప వెల్లడించారు. గురువారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకాలం వద్దులు మాత్రమే ఈ సమస్యతో బాధపడుతున్నారని భావించినా, ఇప్పుడు మిల్లేనియల్స్, జెన్-జడ్ వంటి యువతలోనూ ఈ సమస్య వేగంగా పెరుగుతోందన్నారు. సహజంగా అనేక మంది తల తిరగడం, అస్థిరంగా నడవడం, వాంతులు, చెవిలో బరువుగా అనిపించడం వంటి లక్షణాలను అలసట, ఒత్తిడి లేదా నిద్రలేమి అని భావించి నిర్లక్ష్యం చేస్తారన్నారు. అయితే ఇవే వెర్టిగోకు ముఖ్య సంకేతాలన్నారు. ఎక్కువసేపు మొబైల్/ల్యాప్‌టాప్ వినియోగం, కూర్చునే విధానం సరిగా లేకపోవడం, తగిన నిద్ర లేకపోవడం, శరీరంలో నీరు తగ్గిపోవడం, సరైన సమయానికి భోజనం చేయకపోవడం, అధిక పని ఒత్తిడి, స్ట్రెస్ ఈ సమస్యకు ప్రధాన కారణాలన్నారు. ఈ లక్షణాలు ఎదురైతే సమయానికి పరీక్ష చేయించుకోవడం ద్వారా పడిపోవడం, ఆందోళన, పని సామర్థ్యం తగ్గించడం వంటి సమస్యలను నివారించడంతో సమస్య నుంచి బయట పడవచ్చన్నారు.



డాక్టర్ నాగేంద్ర

నెల్లూరుకు 10 టవర్స్ మంజూరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో జిల్లాకు కొత్తగా 10 టవర్స్ మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలిచ్చారు.


వైజ్ఞానిక ప్రదర్శన

కందుకూరు : స్థానిక బాయ్స్ హైస్కూల్ వేదికగా గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కందుకూరు ఎం.ఈ.ఓ-1 నాగకుమార్ శర్మ, ఎం.ఈ.ఓ-2 సుబ్బారెడ్డి , హెచ్‌ఎం నరసింహమూర్తి ప్రదర్శనను ప్రారంభించారు.

టిఆర్‌ఆర్'లో సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1947 తర్వాత భాష , సాహిత్యం,రాజకీయ రంగాలలో నూతన ధోరణులు - విశ్లేషణ అను అంశంపై తెలుగు, ఆంగ్ల , రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల అంతరా ్జతీయ వెబినార్ గురువారం ప్రారంభమైంది.ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ 1947 నుంచి ఆంగ్ల, తెలుగు సాహిత్యాలలో ,రాజకీయాల్లో వచ్చిన నూతన ధోరణులు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయని, ఆ అంశాల మీద తమ కళాశాల విభాగాలు అంతర్జాతీయ వెబినారును ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ వెబినారుకు విశిష్ట అతిథిగా సింగపూర్ కి చెందిన శ్రీ సాంస్కృతిక కళా సారధి సంస్థ, వ్యవస్థాపక అధ్యక్షులు రత్న కుమార్ కవుటూరు మాట్లాడారు. ఇంకా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు ఇరపని మాధవి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ ఇ. వెంకటేసు , హైదరాబాద్ కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. శ్రీహరి మాట్లాడారు.రేపు కూడా కార్యక్రమం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. రవికుమార్ తెలిపారు. వెబినార్ కన్వీనర్, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ కె. సుజాత, సిహెచ్. అలేఖ్య, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, ఎం. లూథర్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె.నరేష్ రాజా, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు



ఉలవపాడులో..

ప్రజాశక్తి - ఉలవపాడు

డిసెంబర్ 31 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం ఉలవపాడు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తతంగా ప్రచారం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. సిఐటియు నాయకులు ఎస్. డి గౌస్ బాషా, సాదు చెన్నకేశవులు, దువ్వూరి. జాన్,వై నాగార్జున, జి ప్రసన్నకుమార్, జి శివకుమార్, రంగనాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడ్లూరు : సిఐటియు జాతీయ మహాసభల జయప్రదం కోరుతూ గుడ్లూరు పురవీధులలో ప్రచారం చేశారు. సిపిఎం కార్యదర్శి గుత్తి మల్లికార్జున ఐద్వా జిల్లా నాయకురాలు సుంకర విజయలక్ష్మి రైతు సంఘం నాయకులు రామకష్ణయ్య ఎం సుభాన్ కందుకూరి కోటేశ్వరమ్మ చెవూరి సైమన్ రామాల శ్రీనివాసులు రెడ్డి పొట్లూరు రామ చంద్రయ్య రాపూరు మాల్యాద్రి సన్యాసి పిచ్చయ్య పొట్లూరి కోటమ్మ ఆనందరావు ఉన్నారు.



గుడ్లూరులో ప్రచారం చేస్తున్న దృశ్యం

సిఐటియు మహాసభ జయప్రదానికి పిలుపు

- పలుచోట్ల విరాళాల సేకరణ


చేజర్లలో..

ప్రజాశక్తి-చేజర్ల

విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని చేజర్ల మండలంలో బస్టాండ్ సెంటర్‌లో మండల సిఐటియు కన్వీనర్, దిల్షాద్ ఆధ్వర్యంలో అఖిల భారత మహాసభలకు తోడ్పాటునివ్వండి అంటూ కరపత్రాలు పంపిణీ చేసి విరాళాలు సేకరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు జెండా ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. జనవరి 4వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో మహాసభ సందర్భంగా భారీ కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ ఉంటుందని చేజర్ల మండలం నుంచి కార్మికులు ర్యాలీ బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, రాజేశ్వరి, మండల అంగన్‌వాడీ, ఆశా, ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఉదయగిరిలో..

ప్రజాశక్తి - ఉదయగిరి : విశాఖలో జరిగే అఖిల భారత మహాసభలకు తోడ్పాటు నివ్వాలని సిఐటియు నాయకులు ఆర్థిక సహాయం కోసం క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పలు దుకాణాల అధికారులను కలిసి కరపత్రాలను అందజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఐటియు దేశ్యాంలో కార్మిక సంఘం, సిఐటియు భారత కార్మిక సంఘాల కేంద్రం అన్నారు. 2వేల మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ భారత్య నిర్మాణాలకు ప్రజలవంతం సహకారం అందించాలని కోరారు. సిఐటియు నాయకులు కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావు, నాయబ్ రసూల్, ఆశ కార్యకర్తలు, ఆర్‌బిసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి : డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలకు ఆర్థిక సహకారం, తోడ్పాటునివ్వాలని కోరుతూ కావలిలో సిఐటియు నాయకులు గురువారం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. సిఐటియు గౌరవాధ్యక్షులు పి.పెంచలయ్య ఈ కార్యక్రమాన్ని పెద్ద పావని బస్టాండ్ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా మన రాష్ట్రంలో అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని, అందుకు 2వేల మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాబు, క్రాంతి కుమార్, నాయకులు పోలయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు. ఉదయం పెద్దపవని బస్టాండు సెంటర్లో మధ్యాహ్నం అంబేద్కర్ నగర్ కాలనీలో ఈ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.


బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని విరాళాలు సేకరించారు. బుచ్చిరెడ్డిపాళెంలో బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, జూనియర్ కాలేజ్, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం మండల సిఐటియు నాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు ఎలిపి శేషమ్మ, సిఐటియు కార్యకర్తలు అనిత, బాలయ్య, వంటేరు ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.


భోజన విరామ సమయంలో నిరసన తెలియజేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

బీమా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు ఆత్మకూరు బీమా ఉద్యోగులు ఎఫ్‌డిఐ వ్యతిరేకంగా గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్యామ్ ప్రభాకర్ మాట్లాడుతూ బీమారంగంలో 74శాతం నుండి 100శాతంకు ఎఫ్‌డిఐను పెంచడం, కేబినెట్ ఆమోదించడం.. సరికాదని కొనియాడారు. బీమారంగం అనేది ప్రజలకు పాలసీదారుని నమ్మకమైన సంస్థ అని తెలియజేశారు. పాలసీదారుల సొమ్ము భద్రత కోసం ఎల్ఐసి అనేది ఒక మంచి సంస్థగా లాభాల బాటలో ఉన్న సంస్థగా నేటికీ ఉన్నదని అటువంటి సంస్థను ప్రభుత్వ ఆధీనంలో కొనసాగించాలని తెలియజేశారు. ఎల్ఐసిలో వాటాలను నిర్వీర్యం చేయడం మానుకోవాలని వాటాలను నిలిపివేయాలని బీమా రంగంలో రిక్రూట్‌మెంట్ వెంటనే జరపాలని తెలియజేశారు. కార్యక్రమంలో బీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్యామ్‌ప్రభాకర్, అధ్యక్షులు టి.రమేష్, జాయింట్ సెక్రెటరీ ఎం.రమాదేవి, నందగోపాల్, పాలసీదారులు, ఆఫీస్ సిబ్బంది, ఏజెంట్ మిత్రులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సమస్యల పరిష్కారానికి సిపిఎం వినతి



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలపై ప్రశాంతిరెడ్డి ప్రజా పరిపాలన సమస్యల వేదికపై సిపిఎం నాయకులు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ప్రశాంతిరెడ్డి శేషాద్రి నగర్ 4వ వార్డులో ప్రశాంతిరెడ్డి పరిపాలన ప్రజాసమస్యల వేదిక బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పట్టణ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు నాయకులతో కలిసి పలు సమస్యలపై చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు వినతిపత్రం అందజేశారు. శేషాద్రి నగర్ నాలుగో వార్డులో వీధిలైట్లు లేకపోవడంతో ఆ దారిన వెళ్లే స్కూలు పిల్లలకు, మహిళలకు ఇబ్బంది కరంగా ఉందని చైర్ పర్సన్‌కు ఆయన తెలియజేశారు. మంగళకట్ల జగనన్న కాలనీలో మట్టం వరకు ఇంటి నిర్మాణం కాగా ఇంటిపైన విద్యుత్ తీగలు ఉండటంతో స్లాబ్ పోసుకునేందుకు వీలు లేకుండా ఉందని ఈ సమస్యపై పలుమార్లు మున్సిపాలిటీ కార్యాలయంలో వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆమెకు వెల్లడించారు. సమస్యలపై స్పందించిన ఆమె ఎంఎల్ఎ దృష్టికి తీసుకుపోయి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, ఎంపి శేషయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వింజం రామానాయుడు, పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శీనయ్య కుటుంబానికి ఆనం పరామర్శ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణ ప్రముఖులు నలిశెట్టి శ్రీనివాసులు ఆకస్మిక మృతిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. ఆనం రామనారాయణ రెడ్డి కుమారుడు ఆనం శుభకర్ రెడ్డి పట్టణంలోని జె.ఆర్.పేటలోని నలిశెట్టి శ్రీనివాసులు నివాసం వద్దకు చేరుకొని శీనయ్య మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాము అన్నివిధాలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సంతాపంలో ఆనం శుభకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, పట్టణ టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, పికెకిలి వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, ఇతర ప్రముఖులు ఉన్నారు.

'పల్స్ పోలియో'పై అవగాహన



ప్రజాశక్తి-మర్రిపాడు : 21, 23న జరుగు పల్స్ పోలియోపై ఆశాలకు, వైద్య సిబ్బందికి స్థానిక పిహెచ్‌సిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డాక్టర్ గోపినాథ్, అమరేంద్రనాథరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పి.హెచ్.సి. పరిధిలోని 0-5 సంవత్సరాల పిల్లలకు 100శాతం టీకాలు వేయాలన్నారు. సంచార కుటుంబాలు, హైరిస్క్ ఏరియాపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఒక్కబిడ్డ కూడా మిస్ కాకుండా టీకాలు వేయాలని సిబ్బందికి అవాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆఫీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీ కేంద్రాల పని వేళల్లో కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఒ పుణ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక దళితవాడ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు, హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువులను, ఎత్తులను గుర్తిస్తూ ఎదుగుదలకు కేంద్రం నుండి అందిస్తున్న వాటితో తగిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

దాసరి రమాదేవి నేత్రదానం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్‌కు చెందిన దాసరి రమాదేవి (72) గురువారం తెల్లవారుజామున మరణించారు. ఆమె కోరిక మేరకు కుమారుడు దాసరి కిషోర్, అల్లుడు నందకిషోర్ రెడ్‌క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డికి సమాచారమిచ్చి, ఆమె నేత్రాలను దానం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. ఆమె నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు దాసరి కిషోర్ మాట్లాడుతూ తమ తల్లి రమాదేవి సామాజిక, సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా, హార్థికంగా ప్రోత్సాహించేదని, రక్తనేత్రదానాలపై అవగాహన కలిగి ఉండేదని, ఆమె ప్రోత్సాహంతో పలుసార్లు రక్తదానం చేయడంతో పాటు, నెల్లూరులో బిరాలు కూడా నిర్వహించామన్నారు. కావలిలో రెడ్‌క్రాస్ ప్రారంభించబోయే ఐ బ్యాంకుకు తమ సహకారం అందిస్తామన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు రెడ్‌క్రాస్ బాధ్యులు అలహరి శ్రీనివాసరావు (ఇంజనీర్), సామాజిక కార్యకర్త దిరశాల శివశంకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 155వ నేత్రదానమని కలికి శ్రీహరి రెడ్డి తెలిపారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-కావలి: మాదకద్రవ్యాలు సేవించినా.. రవాణా లేదా వ్యాపారం చేసినా వారి జీవితం నాశనం అవుతుందని కావలి ఒకటవ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ జమాల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వశిష్ట జూనియర్ కళాశాలలో మాదకద్రవ్య వ్యతిరేక పక్షోత్సవాలలో భాగంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ జమాల్ అహ్మద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో దొరికితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎస్‌వి లక్ష్మినారాయణమ్మ మాట్లాడుతూ సరదాగా మాదకద్రవ్యాల సేవించడం ప్రారంభిస్తే, అనారోగ్యంతో జీవత్సవంగా మారుతారని, వారి వల్ల తల్లిదండ్రులు, బంధువులు సమాజంలో ప్రతిష్టను కోల్పోతారన్నారు. న్యాయవాది ఐ.సాయిప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించేవారు.. రవాణా, వ్యాపారం చేసేవారిపై చట్టపరమైన శిక్షలను వివరించారు. జూనియర్ రెడ్‌క్రాస్ అడ్వైజర్ బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ విద్యాసంస్థలో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయభాస్కర్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీ నర్లు పి.సాయికుమార్, జి.హరనాథ్, బి.అభిసాగర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకిరువైపులా చెత్తాచెదారం

- చర్యలు చేపట్టాలని ఇందుపూరు గ్రామస్తుల వేడుకోలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇందుపూరు గ్రామంలో ప్రధాన రహదారుల వెంట పెద్దఎత్తున చెత్త పేరుకుపోయింది. రోడ్డుపక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, వ్యవసాయ అవశేషాలు పడేసి ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. చెత్త నుంచి దుర్వాసన వస్తుండటంతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చెత్త సేరించి సక్రమంగా జరగకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపణలు ఉన్నాయి. తక్షణమే చెత్తను తొలగించి, శాశ్వత చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని, రోజువారీ చెత్త సేకరణను కఠినంగా అమలు చేయాలని గ్రామస్తులు పంచాయతీ అధికారులపై మండి పడుతున్నారు.

సిమెంట్ రోడ్డుకు మరమ్మతులు



ప్రజాశక్తి - ఉదయగిరి : మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధులో పైపులైన్, సిమెంట్ రోడ్డు మరమ్మతులకు గ్రామ సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం ఉపసర్పంచ్ ముత్తుజ హుస్సేన్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గురువారం కరీమా వీధి, అంచేయన వారి వీధుల్లో లీకేజ్ పైపులైన్ల మరమ్మతులు, సిమెంట్ రోడ్లకు మరమ్మతుల పనులను చేపట్టారు. అనంతరం వీధిలోని చేపడుతున్న పనులపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.


మాట్లాడుతున్న జిల్లా డిప్యూటీ సిఇఒ మోహన్‌రావు

ఉత్తీర్ణత శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా డిప్యూటీ సిఇఒ మోహన్‌రావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మరో వంద రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ఉన్నందున పదో తరగతి విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారిని నియమిస్తూ విద్యార్థులలో ఉత్తీర్ణశాతం పెంచేందుకు ప్రణాళిక రూపొందించింది. గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ సిఇఒ మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు తహశీల్దార్ పద్మజాకుమారి, ఎంపిడిఒ రఫీఖాన్, ఎంఇఒ-2 కె.చలపతితో పాటు మండలంలోని 10వ తరగతి విద్యార్థులు ఉన్న 13 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 13 పాఠశాలలకు ప్రత్యేకంగా నియమించబడిన 13మంది ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఇఒ మోహన్‌రావు కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా పదవ తరగతి విద్యార్థులలో చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం కోసమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు వీరు తరచూ పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, పంచాయతీరాజ్ ఎఇ ఖాదర్ మస్తాన్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ తదితరులు ఉన్నారు.


ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంఇఒ భాస్కర్

మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని అన్ని జెడ్‌పి స్కూళ్లల్లో గురువారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంఇఒ భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించామన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి వ్యక్తి గత విద్యార్థి విభాగం నుంచి గ్రూప్ విద్యార్థుల నుంచి, టీచర్ విభాగం నుంచి వారు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు తెలిపారు. వారిలో విద్యార్థి వ్యక్తిగత విభాగం నుంచి ఒకరిని, గ్రూప్ విభాగం నుంచి ఒక ప్రాజెక్టు, టీచర్ విభాగం నుంచి ఒకరిని ఎంపిక చేశామన్నారు. 20న జిల్లా స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారుతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉపాధి' బిల్లును ఉపసంహరించుకోవాలి


బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించడంపై వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక మండలంలోని దామర మడుగు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకమ రాజు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంతో కూడిన పేరును బిజెపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ మెజారిటీ సభ్యుల చర్చలతో విబి రాంజీ అనే పేరును నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇది గాంధీ పేరును అవమానించినట్లుగా భావించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరును యథావిధిగా కొనసాగించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి : కేంద్ర బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును తక్షణం ఉపసంహరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ మేరకు కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు వ్యవసాయ కార్మికులు పేదలు పచ్చడి మెతుకులు తాగేదానికి ప్రస్తుతం కొంత ఉపయోగపడుతున్నదన్నారు. ఈ బిల్లు వల్ల ఇకపై అది కూడా లేకుండా చేసే పరిస్థితి వచ్చినదన్నారు. ఉపాధి హామీ బకాయిలు మూడు నెలల నుండి కూలీలకు అందలేదన్నారు. తక్షణమే కూలీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి.సీతారామయ్య, ఎం.రాధాకృష్ణ, ఆర్ ఆర్ రామ్ సింగ్ పాల్గొన్నారు.


పొట్టేపాళెంలో..

ప్రజాశక్తి-నెల్లూరు : పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి రాంజీ చట్టం తేవడాన్ని నిరసిస్తూ నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం గ్రామంలో రాంజీ చట్టం కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల నాగయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మెన్నార్ ఇజిఎస్ పథకానికి నిధులు తగ్గించి వేస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగంగానే కేంద్రం ఈ రాంజీ చట్టం తెచ్చారని దుయ్యబట్టారు. దాంతోపాటు కేంద్రం నిధులు తగ్గించి 60శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం కేటాయింపులు చేయాలని చెప్పడం పథకాన్ని ఎత్తివేసే దాంట్లో భాగంగానే ఇలా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కౌలు రైతుసంఘం నాయకులు ఎడవల్లి రమణయ్య, వీ వెంకటరమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల ఆదెయ్య, వెంకయ్య, కే రమణయ్య, వి ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ చరిత్ర తెలుసుకోవాలి

- పుస్తకావిష్కరణలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్


పుస్తకావిష్కరణ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ చరిత్రను తెలుసుకోవాలని ఆవాజ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. గురువారం కావలి లోని వి.శివరామయ్య సుబ్బయ్య భవన్ (సిపిఎం)లో సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 26వ చరిత్ర గ్రంథ పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం ఒక మతం వల్లో.. ఒక కులం వల్లో.. ఒక వర్గం వల్లో.. రాలేదని కులమతాలకు అతీతంగా జరిగిన పోరాటమే స్వాతంత్ర్య సంఘం పోరాటమన్నారు. దేశం నుంచి బ్రిటీష్ వారిని తరిమే ఒకే ఒక లక్ష్యంతో జరిగిన పోరాటమన్నారు. ఆ సందర్భంలో బ్రిటీష్ వారిని ఎదిరించి నిలబడిన అల్లూరి సీతారామరాజుకు సహాయ సహకారాలు అందించిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనాలు బ్రిటీష్ వారి చర్యలకు ఏమాత్రం లెక్కచేయకుండా అల్లూరి సీతారామరాజుకు అండదండగా నిలిచిన వారని అల్లూరి సీతారామరాజుకు తుపాకీ పట్టడం తుపాకీని కాల్చడం గుర్రపు స్వారీ ఇలాంటివన్నీ నేర్పించిన వ్యక్తులని వారి గురించి సయ్యద్ నసీర్ అహ్మద్ వివరాలు పొందుపరిచి రచించిన గ్రంథాన్ని ప్రతిఒక్కరూ చదవాలన్నారు. టిడిపి మైనారిటీ నాయకులు కిర్మని సఫ్దర్ హుస్సేన్ మాట్లాడుతుతూ చరిత్రను యువత తెలుసుకోవాలని అన్నారు. మన్యం వీరుడుకి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనాల చరిత్ర చదివితే దేశానికి వారు చేసిన సేవలు ఏంటో అందరికీ తెలుస్తుందన్నారు. లౌకిక భారతదేశం ఎలా ఏర్పడిందో ఈ ఒక్క కూడా చరిత్ర సాక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యం మాలకొండా రెడ్డి, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవాజ్ నాయకుల ర్యాలీ


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో ఆవాజ్ మండల కమిటీ నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు యస్థాని ఆధ్వర్యంలో పలువురు పట్టణంలోని సత్రం సెంటర్ నుండి బయలుదేరి మున్సిపల్ బస్టాండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం మున్సిపల్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని మైనార్టీ హక్కులపై ఆవాజ్ కమిటీ నాయకులు యస్థాని మాట్లాడుతూ 1992 డిసెంబర్ 18వ తేదీన వివిధ మైనారిటీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం మైనార్టీ హక్కుల దినోత్సవంగా ప్రకటించారని అప్పటినుండి ఈరోజును మైనార్టీ హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో వివిధ కులాలకు చెందిన మైనార్టీ వర్గీయులు వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్న ఏ ప్రభుత్వం కూడా వారి అభివృద్ధికి తోడ్పాటు అందించడం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు పి.మస్తాన్, ఆత్మకూరు ఆవాజ్ మండల కమిటీ సభ్యులు ఎస్‌డి.వాయుదుల్లా, ఎస్‌డి సలాం, షేక్.మహబూబ్ బాషా, పి.షరీఫ్, జి. రజాక్, షేక్.అమీర్ భాషా, షేక్.సంధాని, షేక్ మస్తాన్, షేక్.అన్వర్‌బాషా, ఆసిఫ్, షేక్.రషీద్, షేక్.మున్నా పాల్గొన్నారు.


కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : ఆవాజ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 18 మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా కోవూరు లోని మందబేలు సెంటర్‌లో సీతాపోలయ్య ఆఫీసు నందుఆవాజ్ మండల అధ్యక్షులు బాబు మేస్త్రీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రస్తుతమున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీ హక్కులను నిర్వీర్యం చేసే విధంగా పనిచేస్తున్నారని అనేక విధాలుగా మైనార్టీలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్పులు లేకుండా చేయాలని ఆలోచన చేశారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి ప్రసంగిస్తూ ముస్లిముల మైనారిటీ హక్కులను సాధించుకోవాలంటే అందరం ఐక్యంగా ఉండాలని ఆవాజ్ కమిటీల సంఖ్యను పెంచుకుంటే హక్కులను కాపాడుకోగలుగుతామన్నారు. పెరుమాళ్ హరి, ఎస్.కె.మునీర్ భాయ్, ఎస్‌కె.ఫాతిమా, వెంకటేష్, ఎస్‌కె యస్థాని, ఎస్‌కె నజీర్‌భాయ్, ఎస్‌కె.షఫీ, ఎస్.కె.మాభాషా పాల్గొన్నారు.



సబ్సిడీలో ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని రైతులకు కొట్టాలపల్లి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు సిఇఒ పోలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి యూరియా 13.5 టన్నులు వచ్చాయని ఒక్కోబస్తా రూ.267 రూపాయలకు, పాస్పెట్ 7టన్నులు వచ్చాయని ఒక్కో బస్తా రూ.1425, డిఎపి 6 టన్నులు కూడా వచ్చాయని ఒక్కోబస్తా రూ.1357 చొప్పున రైతులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కెజిబివిలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని గండువారిపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎంపిడిఒ పి.ప్రసన్న కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, గురువారం నిర్వహిస్తున్న గణితం పరీక్ష నిర్వహించిన తీరును పరిశీలించారు. ఈ పరీక్షలో షైనింగ్ స్టార్స్ ఎ అండ్ బి, రైసింగ్ స్టార్స్ సి అండ్ డి, స్టూడెంట్స్ రాస్తున్న పరీక్షను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆఫీసులోని రికార్డులను పరిశీలించారు. అంతేకాకుండా బోధనా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, రానున్న పదవ తరగతి ఫలితాలలో 100శాతం పాస్ కావడమే కాకుండా, అత్యుత్తమ ఫలితాలు సాధించాలని దాని కోసం విద్యార్థులపై అంకిత భావంతో పనిచేసే, విద్యార్థుల భవిష్యత్తుకు నాందిపలకాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 సాయిప్రసాద్, సిఆర్‌పి తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ ప్రసన్నకుమారి

30స్టాఫర్స్ అందజేత

ప్రజాశక్తి-కావలి: కావలిలో ట్రాఫిక్ క్రమబద్ధం చేసేందుకు ఉపయోగ పడే 30స్టాపర్సు నాగార్జున సిమెంట్స్ వారు కావలి డి.ఎస్.పి.పి. శ్రీధర్ కు బుధ వారం అందజేశారు. ఈసందర్భంగా డి.ఎస్.పి. శ్రీధర్ స్టాపర్స్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

మట్టా కొండయ్యకు సత్కారం

ప్రజాశక్తి- కావలి: విశ్రాంత ఉపాధ్యాయులు మట్టా కొండయ్యను కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా పెన్షన ర్లకు గతంలో జరిపిన ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమ ంలో పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధి కారులు ఆకుల రమణ య్య, సాయిరాం సింగ్, రవికుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-బిట్రగుంట: మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయితీ గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఎగ్జి బిషన్ కార్యక్రమాన్ని జెడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్, బాలుర పాఠశాల ఉపాధ్యాయురాలు ఎ బి నీరజ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బోగోలు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ పాల్గొని వారు మాట్లాడుతూ బోగోలు మండల ంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. వ్యక్తిగత ప్రతిభ కనపరిచిన వారిలో పాత బిట్రగుంట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.వి. భవదీప్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. బోగోలు పంచాయతీ కప్పరాల తిప్ప జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన డి వర్షిత, ఎన్ మనస్వి లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఉపాధ్యాయుల విభాగంలో తాళ్లూరు గ్రామంలోని జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు వి వి నరేంద్ర, జిల్లా స్యికి ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్ర మంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు, ఆధ్యా పకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన క్రిస్మస్ గీతం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఎ.బి.ఎం. కాంపౌండ్‌లోని జో లూయిస్ సెంట్రల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ పార్వదినాన్ని పురస్కరించుకొని "లోక రక్షకుడు జన్మించినాడు" అనే నూతన క్రిస్మస్ భక్తి గీతం బ్రదర్ పాడేటి థామస్ రచించి, స్వరకల్పన చేసి ఆలపించి, దానం సునీల్ సంగీత దర్శకత్వం వహించిన క్రిస్మస్ గీతంను ఏడు రాష్ట్రాల క్రైస్తవ సంస్థల అధినేత రెవ, డాక్టర్, జి. డి. డి. దివాకర్, స్థానిక దైవజనుల ద్వారా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక గీతం ద్వారా ప్రతిఒక్కరూ విని క్రిస్మస్ దైవ దీవెనలు, సంతోష సమాధానాలు పొందవలెనని వారు ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంఎల్ఏను కలిసిన 'ముప్పవరపు'

ప్రజాశక్తి-కందుకూరు

కీర్తిశేషులు టిడిపి నేత, ముప్పవరపు వీరయ్య చౌదరి సతీమణి సుచిత్రను ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో కందు కూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును ముప్పవరపు సుచిత్ర గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు నామినేటెడ్ పదవి రావడంలో సహకరించిన ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ముప్పవరపు వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఇంటూరి నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. సుచిత్ర వెంట టంగుటూరు మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ ఉన్నారు.

మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి సహకరించండి..

ప్రజాశక్తి-కోవూరు: జిల్లాకు తలమానికమైన అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతం మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధి చేసేందుకు సహకరిం చాలని కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి విన్నవించారు. ఈ మేరకు విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రితో భేటీ అయిన ఆమె మైపాడు బీచ్ అభివృద్ధిపై సుధీర్ఘంగా చర్చించారు. ఇందుకూరుపేట మండలంలో ఉన్న మైపాడు బీచ్‌కు 2004 సంవత్సరంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మైపాడు బీచ్‌లో పర్యాటక రిసార్టులు (హరిత రిసార్టులు) అభివృద్ధి చేయుటకు సుమారు 7 ఎకరాలు విస్తీర్ణంలో శంకుస్థాపన చేశారన్నారు. ఇందుకోసం స్థానిక గ్రామస్తుల నుండి భూమిని సేకరించి, వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించారన్నారు. మైపాడు బీచ్‌కు ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు పొరుగు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు వస్తుంటారనీ, అయితే 2019-24 కాలంలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల పర్యాటక మౌలిక సదుపాయాలు తీవ్రమైన స్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. 2024 నాటికి అనేక హరిత రిసార్టులు శిథిలావస్థకు చేరి, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఈ హరిత రిసార్టులను ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా.. ఆ ఏజెన్సీ 6-7 హరిత రిసార్టులను స్వాధీనం చేసుకొని కూడా సరైన నిర్వహణ చేయలేదనే ఆరోపణలు ఉన్నాయ న్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయనీ, ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి, సమర్థవంతమైన అప్పగించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రికి తెలియజేశారు. ఎంఎల్ఎ ప్రశాంతమ్మ విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్ మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రితో భేటీలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు వంశీ కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి - కావలి : స్థానిక విట్స్ కళాశాలలో "కంప్యూటింగ్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఇన్ ఇంజనీరింగ్" (ఐసి కేర్ -2026) అనే అంశంపై జరగనున్న రెండవ అంతర్జాతీయ సదస్సు, బ్రోచర్‌ను గురువారం ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమం కాన్ఫరెన్స్ ఛైర్, కన్వీనర్లు, కో-కన్వీనర్ల సమక్షంలో నిర్వహిం చారు. ఈ అంతర్జా తీయ సదస్సు మార్చి 7, 2026న హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిం చనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ దొడ్ల సృజన చంద్రారెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిసియల్ ఇంజ నీరింగ్, ఐఒ టీవిభాగాలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తు న్నాయని ప్రొఫెసర్ ఈశ్వరయ్య తెలిపారు. కళాశాల ఛైర్మన్, చీఫ్ పేట్రన్ డి.విద్యాధర కుమార్ రెడ్డి, పేట్రన్లు డాక్టర్ డి.ప్రత్యూష రెడ్డి, డాక్టర్ డి.లిఖిత్ రెడ్డి నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా అభినం దించారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులకు ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను పంచుకో వడానికి ఇది ఒక గొప్ప వేదిక అని ప్రిన్సిపాల్, కాన్ఫరెన్స్ ఛైర్ డాక్టర్ వి.అనిల్ కుమార్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు రోబోటిక్స్ వంటి అత్యాధునిక అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరుగుతాయని కన్వీనర్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 7లోపు పూర్తిస్థాయి పేపర్ సమర్పిం చవలసిందిగా నిర్వాహకులు కోరారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కోసం ఙఙఙ.అఎఝతీవ.ఙశీ.అఆ వెబ సైట్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమ ంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.వి. సునీల్ కుమార్, డాక్టర్ ఎన్.శ్రీనాథ్ రెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ వంశీ మోహన్, హెచ్ఒడిలు డాక్టర్ డి.సృజన్, చంద్ర రెడ్డి, ప్రొఫెసర్ పి.ఈ శ్వరయ్య, డాక్టర్ ఎ.మహేశ్వర రెడ్డి, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ పీఠం ఎక్కనున్న దళిత మహిళ..

ప్రజాశక్తి-కందుకూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిలో మొట్టమొదటిసారి దళిత మహిళ కూర్చొ నుంది. కందుకూరు మండలం ఓగురు గ్రామానికి చెందిన రాయపాటి సుభాషిని చైర్మన్ గా నియమిం చాలని అధికార పార్టీ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర మార్కెటింగ్ శాఖకు ప్రతిపాదనలు పంపారు. కందుకూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చరిత్రలో దళితులకు ప్రత్యేకించి మహిళలకు చైర్మన్ పీఠం దక్కటం ఇదే మొదటిసారి. ఎన్నికలు జరగాల్సిన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంవత్సరాల నుండి నామినేషన్ పద్ధతిలో మార్కెట్ కమిటీ చైర్మన్ ,కమిటీలను నియమిస్తున్న సంగతి తెలిసిందే. ఒక్కసారి తప్ప ఇప్పటివరకు కందుకూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అగ్రకులాల వారికే దక్కుతూ వచ్చింది. 1999- 2024 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా అప్పటి శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం సిఫారసు మేరకు వెనకబడిన తరగతులకు చెందిన గుడ్లూరు మండలం నేత జనిగర్ల యానాదయ్యను చైర్మన్ పీఠం వరించింది. అయితే అప్పుడు ఆ పదవి సునాయాసంగా జనిగర్ల యానాదయ్యకి లభించలేదు. దివి శివరాం హయాంలో



కందుకూరు మార్కెట్ కమిటీ కార్యాలయం

అంతకుముందు అగ్రవర్ణాలకు చెందిన ఘట్టమనేని చెంచురామయ్య ను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించారు. నామినేటెడ్ పదవుల్లోనైనా తమకు అవకాశం లభించాల్సిందేనని నియోజకవర్గంలోని వెనకబడిన తరగతుల నాయకులు ఒత్తిడి చేయడంతో శివరాం ఆ పదవికి యానాదయ్యను ఎంపిక చేశారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ గణేశం శిరీషా గంగిరెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ప్రవేశ పెట్టడంతో రెండేళ్ల తర్వాత కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి షెడ్యూల్ కులాలకు రిజర్వ్ అయింది. కానీ షెడ్యూల్ కులాల మహిళకు చైర్మన్ పదవిలో నియమించకుండానే ఆ పదమని ఖాళీగా ఉంచారు. 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రిజర్వేషన్ మార్పులు చేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. దాంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాయపాటి సుభాషిని పేరును, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన పొట్టేళ్ల మురళి పేరుని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు పంపారు. కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీలోని అనేకమంది షెడ్యూల్ కులాలకు చెందిన వారు ఆశించారు. ప్రయత్నాలు కూడా ముమ్మరంగా చేశారు. చివరికి రాయపాటి సుభాషిని చైర్మన్ పదవికి సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు పంపడం జరిగింది

క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించండి

కోవూరు: నియోజకవర్గంలో మినీ స్టేడియంలు, ఆట స్థలాలు నిర్మించి క్రీడా అభివద్ధికి సహక రించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కోవూరు నియోజక వర్గంలో క్రీడారంగ పురోగతి, క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యకలాపాల గురించి చర్చించారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి గతంలో మంజూరై అసంపూర్తిగా వున్న విడవ లూరులో 50 లక్షలతో చేపట్టిన ఎన్.టి.ఆర్. క్రీడా వికాస కేంద్రం, 20 లక్షలతో కొడవలూ రులోని గిరిజన గురుకుల పాఠశాలలో స్టేడియం, ఆట స్థలాల నిర్మాణంలో జరుతున్న జాప్యాన్ని ఆమె మంత్రి దష్టికి తీసుకొచ్చారు. ఇందుకూ రుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ఈ ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఇందు కూరుపేట మండల కేంద్రంలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి అనువైన 5.70 ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆమె మంత్రికి వివరించారు. ?ఇందు కూరు పేట మండల కేంద్రం అనేక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసం స్థలను కలిగి ఉండటమే కాకుండా, ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో క్రీడాభిలాషులైన యువతను ఈ ప్రాంతంలో ప్రతిభా వంతులైన యువకులు ఉన్నప్పటికీ, వారికి సరైన క్రీడా మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ, తీరప్రాంత యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనడానికి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో పాటు పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులున్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే 2025 ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రముఖ యాం కర్ శ్రావణి నిర్వహణలో ప్రముఖ హీరోయిన్ మెహరీన్, డ్యాన్స్ మాస్టర్ పండు పాల్గొని బీటెక్ విద్యార్థినీ విద్యార్థులను ఉల్లా సంగా, ఉత్సాహంగా, ప్రోత్సహించారని, ఆనం దప రచారని తెలిపారు. హీరోయిన్ మెహరీన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ మీకు ఏ యాక్టివిటీ ఇష్టమో దానిపై పూర్తిగా కేంద్రీకరించి ప్రావీ ణ్యము సంపాదించి అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే కొన్ని పాటలు డ్యాన్సులతో విద్యార్థులను ఉత్సాహ పరిచారు. డ్యాన్స్ మాస్టర్ పండు డ్యాన్సర్‌తో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి డ్యాన్సులు వేసి విద్యార్థిని, విద్యార్థులను ఒత్తిడి నుండి బయటకు తీసుకొచ్చి ఫ్రెష్ అప్ చేసినట్లు, వాళ్లను ఆనందింపజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల ఆధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కావలి

కావలి బ్రాహ్మణ మహా సంఘం తరపున విష్ణు ఆలయం వీధిలో నివసిస్తూ, హోండా షోరూంలో క్యాషియర్‌గా పనిచేస్తున్న ఎన్.వి.జి.నగేష్‌కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. నెల్లూరు షైనీ ఆస్పత్రి లో చేర్చారు. వైద్యసహాయం నిమిత్తం బ్రాహ్మణ మహా సంఘంవారిని ఆర్థిక సహాయం చేయమని కోరారు. సంఘం వెంటనే స్పందించి 19 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితులు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.